## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాల పాలే..

- ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చాణక్యరెడ్డి



మంతన్ గోడ్‌లో ప్రచారం చేస్తున్న చిట్టెం చాణక్య రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 27: కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే పీకల లోతు కష్టాల్లో కూరుకుపోవాల్సిన పరిస్థితి తలెత్తుతుందని బీఆర్ఎస్ నాయ కుడు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తనయుడు చాణక్యరెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ మండలం మంతన్‌గోడ్, భూత్పూర్ గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలంటూ గడపగ డపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తుంటాయి పోతుం టాయని అభివృద్ధిని చేసే అభ్యర్థిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ పదేండ్లలో అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్రంపై రాబందుల్లాగా కాంగ్రెస్ నాయకులు వచ్చి విరుచుకుపడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోయి ఓటు వేశామంటే పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో తెలంగాణ ప్రజలు కూడా అంతకంటే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుద ర్శన్ గౌడ్ , సుధాకర్ రెడ్డి, కురువ హనుమంతు, ఆనంద్ శేఖర్ ,బీంసేన్ రావు, రాఘవేందర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ మియాంక్ మిట్టల్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్

మాగనూరు, నవంబర్ 27: ఈనెల 30న జరిగే శాసన సభ ఎన్నికల నిర్వ హణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశిం చారు. సోమవారం మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మాగనూరు మండల కేంద్రం లోని మోడల్ పోలింగ్ కేంద్రాలు 64, 65, 66, 67లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాలను అధికారులు తనిఖీలు చేసి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరిం చాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ ఏర్పాట్లు చూడాలన్నారు. ఎన్ని కల సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, వృద్ధులు, వికలాం గులకు ఎలాంటి అసౌకర్యాలు కల గకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, పంచాయతీరాజ్ ఏఈ విలోక్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి దేవి, లింగప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

కృష్ణ, నవంబర్ 27 : తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్ట్ చేగుంట వద్ద సోమవారం ఎక్సైజ్, పోలీస్, ఎస్ఎస్‌బి సిబ్బంది ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేసి నట్లు సీఐ రామ్‌లాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటక నుంచి వచ్చి, పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహ నాల సమా చారం నెంబర్లు నమోదు చేయాలని సిబ్బందికి సూచిం చారు.

### మద్యం పట్టివేత

బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో కర్ణాటక నుంచి తరలిస్తున్న 7 మద్యం బాట ళ్లను పట్టుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై సతీశ్ తెలిపారు. ఈ తని ఖీలలో ఎస్ఎస్‌బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి పట్టం కట్టండి

- రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితా రెడ్డి
- మక్తల్ పట్టణం, మండలంలో విస్తృత ప్రచారం



సంగంబండ గ్రామంలో ప్రచారం చేస్తున్న చిట్టెం సుచరితా రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 27: నియోజకవర్గ అభివృ ద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితా రెడ్డి అన్నారు. సోమవారం ఆమె మక్తల్ మండలం సంగంబండ, ఉప్పరపల్లి తోపాటు మక్తల్ పట్టణంలోని 10వ, 11 వార్డు రెడ్డినగర్‌లో విస్తృతం గా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవ ర్గంలో ధర్మానికి అధర్మానికి ఎన్నికలు జరుగుతున్నా యని రామరాజ్యం కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని సూచిం చారు సంక్షేమ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సాఫీగా అందాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కల్లబొల్లి మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవన్నారు. భారత రాజ్యాం గులో ఓటు అనేది ఎంతో ముఖ్యమైనదని ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి బీఆర్ఎస్ట్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిం చుకుం దామని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పసు ల శ్వేతారెడ్డి, ఇర్ఫాన్ సుల్తానా, కళాల్ జ్యోతి మొగులప్ప రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, అమరేందర్ రెడ్డి, చిన్నహనుమంతు, అన్వర్ హుస్సేన్, నర్సింహులు ఓబు లేశ్, నర్సింహ, జుట్ల సాగర్, శివకుమార్, నేతాజీ, శివా రెడ్డి, రాజు, సాదిక్, గాల్‌రెడ్డి, ఎల్లాలింగా సోము భూ పాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'చిట్టెం'ను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



ఊట్కూర్‌లో ప్రచారం చేస్తు న్న బీఆర్ఎస్ నాయకులు

ఊట్కూర్, నవంబర్ 27: పదేండ్ల కాలంలో నియో జ కవర్గానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేసిన అభివృ ద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు ఓట ర్లను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎల్‌బీన గర్, గాంధీనగర్, పెద్దపీర్లగడ్డ, ఓంనగర్, దేవీనగర్, పాత పేట, భరత్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెంకు మద్దతుగా ప్రచారం నిర్వహిం చారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను ప్రజ లకు అందజేశారు. పార్టీలకతీతంగా కారు గుర్తుకు ఓటే యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని మొగ్దుం పూర్, ఓబ్లాపూర్, మల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి, నిడుగుర్తి గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిం చారు. చిట్టెంను భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్య క్షుడు ఆనం ద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, నాయకులు మోహన్‌రెడ్డి, శివారెడ్డి, గంగాధర్‌చారి, అంజి, మహేశ్‌రెడ్డి, సచిన్, నర్సింహా, మోనేష్, వెంకట్రాములు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణ మండలంలో..

కృష్ణ, నవంబర్ 27 : మండలంలోని మరహారిదొడ్డి, గుడెబల్లూర్‌లో సోమవారం సర్పంచులు దేవేంద్రప్ప, మహదేవమ్మ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు ఆంజ నేయులు, అమరేశ్, వెంకటేశ్, తిమ్మప్ప, వెంకటేశ్, సంతోశ్, సురేశ్ ఉశేనప్ప, శివప్ప, శంకరప్ప, రవి, దేవప్ప తదిత రులు పాల్గొన్నారు.

### నర్వలో..

నర్వ, నవంబర్ 27: ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా సోమ వారం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేప ట్టారు. మండలం లోని నర్వ,లంకాల, రాంపూర్, కుమా ర్లిం గుపల్లి, యాంకి, పెద్దకడ్మూర్, రాయికోడ్, కల్వాల, సీపూర్ గ్రామాలతో పాటు అన్ని గ్రామా ల్లలో చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేయ్యాలని ప్రచారం చేశారు.రాయికోడ్‌లో ఎంపీపీ జయరా ములు శెట్టి, పెద్దకడ్మూర్‌లో జెడ్పీటీసీ జ్యోతి కిరణ్ ప్రకాశ్ రెడ్డి, నర్వలో వైస్ ఎంపీపీ వీణా వతి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యక ర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొని ప్రచారం చేశారు.



కృష్ణ మండలంలో..

### కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

ఆత్మకూరు, నవంబర్ 27: ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశాన్ని, తెలం గాణప్రాంతాన్ని అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దని మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఈటె కిషన్‌చం ద్‌తో కలిసి సోమ వారం ఆయన పట్టణం లోని వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసా యానికి నిరంతరం ఉచిత విద్యుత్ ఇస్తూ వ్యవసా యన్ని పండుగలా చేసిన బీఆర్ఎస్‌నే మరో సారి గెలిపిం చాలని కోరారు. నిత్యం కరెం టుకోతలతో, ఉక్కబోతతో గడిపిన రోజులు కావాలా.. 24 గంటలు కరెంటు అందించే బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలో చించాల న్నారు. పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మితే కరెంటు కష్టాలు మళ్లీ వస్తాయని, సంక్షేమ పథకా లన్నీ బంద్ అవుతాయన్నారు. మేధావులు, విద్యావం తులు, ప్రజలు ఆలో చించి ఓటువేయాలని కోరారు. బీఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వ ర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, బూత్‌స్థాయి కమిటీ ప్రతినిధులు, పార్టీ అభిమా నులు పాల్గొన్నారు.



నర్వ మండలంలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఆత్మకూరులో...